క్లుప్తంగా

గణేష్ నిమజ్జనానికి ఏర్పాట్లు

ఇల్లెందు: ఇల్లెందులో కొలువుదీరిన వినాయక విగ్రహాలను మంగళవారం నిమజ్జనం చేయనున్నారు. ఈ మేరకు మున్సిపల్ పాలకవర్గం ఆధ్వర్యాన వీడ్కోలు పలికేందుకు పాత బస్టాండ్ సెంటర్‌లో స్టేజీ నిర్మిస్తున్నారు. అలాగే, నిమజ్జనం జరగనున్న సత్యనారాయణపురం చెరువు వద్ద క్రేన్లు, లైట్ల ఏర్పాటు తదితర పనులు చేపట్టారు. గతంలో ఏటా గణేష్ విగ్రహాలను భద్రాచలం వెళ్లి గోదావరి నదిలో నిమజ్జనం చేసేవారు. ఈ మేరకు పాలకవర్గం, అధికారులు చేపట్టిన ఏర్పాట్లు, పోలీసులు బందోబస్తు ముమ్మరం చేశారు.

వరద బాధితులకు సాయం

పాల్వంచ/జూలూరుపాడు: ఖమ్మం పట్టణంలో ఇటీవల వరద ముంపునకు గురైన బాధితులకు పాల్వంచకు చెందిన కాంట్రాక్టర్ కొత్త వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో 200 కుటుంబాలకు రూ.2లక్షల విలువగల నిత్యావసరాలు, సామగ్రిని పంపిణీ చేశారు. అదేవిధంగా జూలూరుపాడు మండల పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో క్రైస్తవ దైవ సేవకులకు సోమవారం బియ్యం, నిత్యావసరాలు అందజేశారు.

సీహెచ్‌పీకి బొగ్గు రవాణా చేయాలి

ఇల్లెందు: కేటీసీ నుంచి సీహెచ్‌పీకి బొగ్గు రవాణా చేయాలని రెండు ఇఫ్టూ సంఘాలు కోరాయి. సోమవారం జీఎం కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించి వినతిపత్రం అందజేశారు. నాయకులు తోడేటి నాగేశ్వరరావు, రాసుద్దీన్, కె.సారంగపాణి, కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ.. మూడు నెలలుగా సీహెచ్‌పీకి బొగ్గు రవాణా చేయక పోవటం వల్ల కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకన్న, మోహన్‌రావు, ఆంజయ్య, నజీర్, వెంకటేశ్వర్లు, విజయ్, నేపాల్, చారి, భద్రం తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి క్యాంటీన్‌లో భోజన సౌకర్యం

సూపర్‌బజార్(కొత్తగూడెం): సింగరేణి ప్రధాన కార్యాలయంలోని క్యాంటీన్‌లో భోజన సదుపాయం పునరుద్ధరణకు యాజమాన్యం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని బీఎంఎస్ కార్యదర్శి పి.మాధవనాయక్, కార్పొరేట్ ఉపాధ్యక్షుడు జీవీ కృష్ణారెడ్డి సోమవారం తెలిపారు. సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బీఎంఎస్) ఆధ్వర్యంలో పలుమార్లు సింగరేణి డైరెక్టర్ పా, జీఎం వెల్ఫేర్‌కు వినతిపత్రాలు అందజేసిన నేపథ్యంలో ప్రస్తుతం ఉన్న అల్పాహారం సౌకర్యంతోపాటు గతంలో ఉన్న మధ్యాహ్న భోజన సదుపాయాన్ని కూడా పునరుద్ధరించడానికి యాజమాన్యం అంగీకరించిందని, మంగళవారం నుంచి భోజన సౌకర్యం ఉంటుందని వివరించారు.

30న చలో హైదరాబాద్


మాట్లాడుతున్న రాసుద్దీన్

టేకులపల్లి: సింగరేణిలో పనిచేస్తున్న సుమారు 30వేల మంది కాంట్రాక్ట్ కార్మికులను పర్మనెంట్ చేయాలని వారికి సింగరేణి సాధిస్తున్న లాభాలలో వాటా ఇవ్వాలని తదితర డిమాండ్ల పరిష్కారం కోసం ఈ నెల 30న నిర్వహించే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్‌టీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండీ రాసుద్దీన్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తోడేటి నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం టేకులపల్లి మండలంలోని హైటెక్ కాలనీ , కేటీసీ చెక్ పోస్ట్, ఎల్ఎస్ఎన్ఓటీబీలలో జనరల్ బాడీ సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు.

ముమ్మాటికీ విద్రోహ దినమే..


నినాదాలు చేస్తున్న నాయకులు

పాల్వంచ: 1948 సెప్టెంబర్ 17న తెలంగాణలో జరిగింది విలీనం, విమోచం కాదని ముమ్మాటికి విద్రోహమే అని పీడీఎస్‌యూ జిల్లా నాయకుడు కె.నాగబాబు అన్నారు. సోమవారం తెలంగాణ విద్రోహ దినం పాటిస్తూ సదస్సు నిర్వహించారు. నాగబాబు మాట్లాడుతూ.. 1947 ఆగస్టు 15న దేశంలో అధికార మార్పిడి జరిగినప్పటికీ తెలంగాణ రాష్ట్రం మాత్రం నవాబు పాలనలో ఉందని, నిరంకుశ ప్రభువు పాలనపై తెలంగాణ ప్రజలు సాయుధ తిరుగుబాటు చేసి వేల ఎకరాల భూములను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో రవి, యు.నాగరాజు, శ్రీనివాస్, వేణు, సందీప్ పాల్గొన్నారు.


పాల్వంచ: కేటీపీఎస్ కాలనీలో అన్నదానం చేస్తున్న సీఈ వెంకటేశ్వరరావు


టేకులపల్లి బస్టాండ్ సెంటర్‌లో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య


శోభాయాత్రలో భక్తుల సందడి..


టేకులపల్లిలో నిమజ్జనానికి తరలి వెళ్తున్న దృశ్యం

తల్లి చెంతకు తనయుడు

- లడ్డూలకు వేలంపాట
- నిమజ్జనానికి తరలిన గణేష్ విగ్రహాలు


పాల్వంచ: ఊరేగింపుగా నిమజ్జనానికి బయలుదేరిన లంబోదరుడు


పాల్వంచ: బొల్లేరుగూడెంలోని విగ్రహాన్ని తరలిస్తున్న భక్తులు



పాల్వంచ: శాస్త్రీరోడ్‌లో వర్తక సంఘం ఆధ్వర్యంలో...

పాల్వంచ: నవరాత్రులు ముగించుకుని వినాయక మండపాల్లోని గణనాథులు నిమజ్జనానికి తరలివెళ్లాయి. సోమవారం సాయంత్రం అన్ని వాడల్లోని వినాయక ప్రతిమలు ఊరేగింపుగా బయలుదేరాయి. ప్రధాన కూడళ్ల శాస్త్రీరోడ్, కేఎస్‌పీ రోడ్, బీసీఎం రోడ్ మీదుగా భద్రాచలం, కిన్నెరసాని, కాల్వలకు తరలించారు. ఈ సందర్భంగా భక్తులు వాహనాలు ఎదుట నృత్యాలు చేస్తూ సందడి చేశారు.

జూలూరుపాడు: గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపాల్లో తొమ్మిది రోజులుగా విశేష పూజలు అందుకున్న గణేష్ విగ్రహాలు సోమవారం గంగమ్మతల్లి ఒడి చేరేందుకు తరలివెళ్లాయి. మండల వ్యాప్తంగా గణేష్ ప్రతిమలను నిమజ్జనం చేసేందుకు ఉత్సవ కమిటీలు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనాల్లో మేళతాళాలతో ఊరేగింపు చేశారు. బాణసంచా కాలుస్తూ యువత, మహిళలు, ప్రజల నృత్యాల నడుమ గణేష్ శోభాయాత్ర కన్నులపండుగలా కొనసాగింది. అనంతరం భద్రాచలం గోదావరి నదిలో నిమజ్జనం చేసేందుకు గణేష్ ప్రతిమలను తీసుకెళ్లారు.

ఇల్లెందురూరల్: మండలంలోని పలు గ్రామాలలో గణేష్ మంటపాల్లో భక్తులు సోమవారం విశేషంగా పూజలు చేశారు. పలువురు భక్తులు ఇంటి నుంచి తెచ్చిన ప్రసాదాన్ని విఘ్నేశ్వరునికి నైవేద్యంగా సమర్పించి భక్తులకు ప్రసాదంగా పంపిణీ చేశారు. మంగళవారం గణనాథుని నిమజ్జనోత్సవం నిర్వహించనున్నారు. పలు గ్రామాలలో లడ్డూ వేలంపాట నిర్వహించారు. మామిడిగూడెం గ్రామంలో రూ.40వేలకు సుధీర్, కొమరారం గ్రామంలో తారాచంద్ రూ.16వేలకు లడ్డూలను సొంతం చేసుకున్నారు.

టేకులపల్లి: టేకులపల్లి మండలంలోని 36 గ్రామ పంచాయతీల్లో కొలువుదీరి తొమ్మిది రోజులు పూజలందుకున్న గణనాథులకు సోమవారం వీడ్కోలు పలికారు. ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో ఆటపాటలతో ఊరేగింపు నిర్వహించి భద్రాచలం తీసుకెళ్లారు. శోభాయాత్రలో పిల్లలు, పెద్దలు, మహిళల నృత్యాలు, కోలాటంతో సందడి చేశారు. టేకులపల్లి సెంటర్, బస్టాండ్ సెంటర్లలో నెలకొన్న గణేష్ మండపాల్లో ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యేని ఉత్సవ కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించారు.

పాల్వంచ: పట్టణంలో గణనాథుల ఊరెగింపులో వివిధ ప్రాంతాలకు చెందిన కళాకారుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. రాత్రి వరకు గణేష్ విగ్రహాల తరలింపు కొనసాగింది. కేటీపీఎస్ కాలనీలో ఏర్పాటు చేసిన మండపం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని కేటీపీఎస్ ఇంజనీర్ పి.వెంకటేశ్వరరావు ప్రారంభించారు.


శోభాయాత్రలో కళాకారుల విన్యాసాలు


ఇల్లెందురూరల్: మామిడిగూడెంలో వేలంలో లడ్డూ దక్కించుకున్న సుధీర్, మిత్రులు


ఊరేగింపులో విచిత్ర వేషధారణలు


జూలూరుపాడు: అనంతారంలో అన్నదానాన్ని ప్రారంభిస్తున్న ఎస్‌ఐ రాణాప్రతాప్


జూలూరుపాడు: గాంధీనగర్‌లో...


జూలూరుపాడు: పాపకొల్లు పడమట బజార్‌లో..


కోలాటం ఆడుతున్న మహిళలు, చిన్నారులు


నిమజ్జనానికి వెళ్తున్న ఆర్యవైశ్యులు

లడ్డూ వేలంపై భక్తుల ఆసక్తి


బీల్యా తండాలో భూక్యా నరేష్ - దేవి దంపతులు

టేకులపల్లి: ఈ ఏడాది నవరాత్రులు పూజలందుకున్న గణేష్ లడ్డూలను వేలంపాటలో దక్కించుకునేందుకు భక్తులు పోటీపడ్డారు. రాంపురం పంచాయతీ పాతతండాలో బర్మావత్ నాను రూ.57,116, రోళ్లపాడు పంచాయతీ బీల్యాతండాలో భూక్యా నరేష్-దేవి దంపతులు రూ.35,016, వెంకట్యాతండా స్టేజీలో ధరావత్ హుస్సేన్ నాయక్ రూ.30,116, ముత్యాలంపాడు క్రాస్‌రోడ్‌లో లకావత్ సునేష్-దివ్య, సక్రు-బుజ్జి దంపతులు రూ.20వేలు, లచ్చతండాలో భూక్యా భగవాన్‌దాస్ రూ.12,516, బస్టాండ్ సెంటర్‌లో భూక్యా లాలు రూ.16,016, కలశం సామినేని రవి రూ.21,016, బావోజీతండాలో భూక్యా పూర్ణచందర్ రూ.7600 లడ్డూలను కైవసం చేసుకున్నారు. టేకులపల్లి సెంటర్‌లో నందినీ ట్రేడర్స్ యజమానులు నాగినేని నరసింహారావు, రాఘవలు వితరణ చేసిన 151 కేజీల లడ్డూని వేలం వేయలేదు. ప్రజలందరికీ పంచిపెట్టారు.

పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలి

సుజాతనగర్: సింగభూపాలెం చెరువును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని సోమవారం హైదరాబాద్‌లో మంత్రి జూపల్లిని కలిసి విన్నవించినట్లు టీపీసీసీ సభ్యులు నాగ సీతారాములు తెలిపారు. సుజాతనగర్ మండలంలోని సింగభూపాలెం చెరువును పర్యాటక కేంద్రంగా మార్చాలని కోరారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎన్నో వనరులు ఉన్నాయని, అందులో భాగంగా జిల్లాలో ప్రకృతి రమణీయమైన ప్రదేశాలు, ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు, చారిత్రక, వారసత్వ సంపదకు నెలవుగా ఉందన్నారు. పది సంవత్సరాలు బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. దీనిపై డిప్యూటీ సీఎం మల్లుభట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరావు, ఎంపీ రఘురామరెడ్డిలను కలిసి నివేదికలను పంపించనున్నట్లు తెలిపారు.

ఇంజనీర్‌కు ఉద్యోగుల సన్మానం

కొత్తగూడెంఅర్బన్: ఆధునిక సమాజాన్ని నిర్మించడంలో ఇంజనీర్లదీ కీలకపాత్ర అని లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం అధ్యక్షుడు షేక్ దస్తగిరి అన్నారు. విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా సోమవారం కొత్తగూడెంలో ఇంజనీర్స్ డే కార్యక్రమం నిర్వహించారు. సింగరేణి కార్మికుడిగా సింగరేణి సంస్థలోనే సూపరిండెంటెండ్, కలవల చంద్రశేఖర్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దస్తగిరి మాట్లాడారు. లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం కార్యదర్శి లగడపాటి రమేష్‌చంద్ పాల్గొన్నారు.


చంద్రశేఖర్‌ను సన్మానిస్తున్న ఉద్యోగులు

ఎస్సీలకు న్యాయం చేయండి..


వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

సూపర్‌బజార్(కొత్తగూడెం): తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఏజెన్సీ ప్రాంత ఎస్సీ కులాలకు అన్యాయం జరిగిందని, న్యాయం జరిగేలా చూడాలని కొత్తగూడెం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పీఏ సురేష్‌కుమార్‌కు సోమవారం షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... రాష్ట్రం ఏర్పడిన తరువాత ఏజెన్సీ ప్రాంత ఎస్సీ కులాల రిజర్వేషన్ జనరల్‌లో కలపడం వలన తీరని అన్యాయం జరిగిందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో జనాభా దామాషా ఆధారంగా స్థానిక రిజర్వేషన్ ఎంపీటీసీ, జెడ్పీటీసీలు కుల దామాషా ఆధారంగా ఉండేవని చెప్పారు. నూతన పంచాయతీరాజ్ చట్టం తీసుకొచ్చి ఏజెన్సీ ప్రాంతంలోని ఎస్సీ కులాలను జనరల్‌లో కలపడం వలన స్థానిక సంస్థల ఎన్నికలలో అన్యాయం జరుగుతుందని వాపోయారు. ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కలతో చర్చించి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బొమ్మెర శ్రీనివాస్, గొడ్ల మోహన్‌రావు, కొమ్ము శ్రీరాములు, డి.భాస్కర్, కె.మనోహర్, కత్తి బీలకృష్ణ, కె.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

శోభాయాత్రలో అంతరాయం..

కొత్తగూడెంరూరల్: వినాయక నిమజ్జనం సందర్భంగా లక్ష్మీదేవిపల్లి మండలం రేగళ్ల గ్రామంలో శోభాయాత్రకు స్వల్ప అంతరాయం ఏర్పడింది. మండప నిర్వాహకులు బాణసంచా కాల్చగా.. అందులో కొన్ని మొదట పేలలేదు. అయితే ఆ తర్వాత అవి ఒక్కసారిగా పేలడంతో భక్తులు భయంతో పరుగులు తీశారు. ఆ తర్వాత మళ్లీ తేరుకుని యథావిధిగా నిమజ్జన వేడుక నిర్వహించారు.

ఐద్వా జిల్లా మహాసభను జయప్రదం చేయండి


ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న లక్ష్మి, సుగుణ

జూలూరుపాడు: ఈనెల 19న భద్రాచలంలో జరిగే ఐద్వా జిల్లా మహాసభను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సందకూరి లక్ష్మి పిలుపునిచ్చారు. సోమవారం జూలూరుపాడు సీపీఎం పార్టీ కార్యాలయంలో జరిగిన అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) సమావేశంలో ఆమె మాట్లాడారు. అంతకముందు సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పద్దం సుగుణ, తాటి ఇందిరా, కోడెం సరిత, తాటి పద్మ, లక్ష్మి, వెంకటమ్మ, దయమంతి తదితరులు పాల్గొన్నారు.

బీసీఎం రోడ్డులో అంధకారం


వెలగని లైట్లు

పాల్వంచ: ఓ వైపు వినాయక విగ్రహాలు నిమజ్జనానికి తరలిన నేపథ్యంలో మున్సిపాలిటీలోని సెంట్రల్ లైటింగ్ వెలగక పోవడం పలు విమర్శలకు దారి తీసింది. సోమవారం సాయంత్రం జిల్లా నలుమూలల నుంచి గణేష్ విగ్రహాలు వివిధ వాహనాల్లో పాల్వంచ బీసీఎం రోడ్ మీదుగా భద్రాచలం తరలివెళ్లాయి. పట్టణంలోని విగ్రహాలను సైతం తరలించారు. దీంతో ప్రధాన రహదారిపై వాహన రాకపోకలతో రద్దీ నెలకొనగా దమ్మపేట సెంటర్ నుంచి పాత పాల్వంచ వరకు ఉన్న సెంట్రల్ లైటింగ్ వెలగక పోవడంతో చీకట్లు కమ్ముకున్నాయి. మున్సిపాలిటీ అధికారులు నిర్లక్ష్యం వల్ల ప్రజలు ఇబ్బందులు పడ్డారు. అధికారుల తీరుపై స్థానికులు పెదవి విరుస్తున్నారు.

ఘనంగా పోషకాహార వారోత్సవం


సరుకులు అందజేస్తున్న అంగన్‌వాడీ టీచర్

కొత్తగూడెంరూరల్: లక్ష్మీదేవిపల్లి మండలం గట్టుమల్ల గ్రామ పంచాయతీలోని గంగమ్మ కాలనీ, కాంత్రి నగర్ గర్భిణులు, బాలింతలకు పోషణ్ అభియాన్ వారోత్సవాలు సోమవారం నిర్వహించారు. అంగన్‌వాడీ టీచర్ జ్యోతి క్రాంతినగర్ లబ్ధిదారులకు ద్విచక్రవాహనంపై అటవీ ప్రాంతం గుండా వెళ్లి సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పోషకాహారం తీసుకుంటే గర్భిణులలో రక్తం శాతం పెరుగుతుందన్నారు. ఆకుకూరలు, పప్పులు, బెల్లం, పల్లి పట్టీలు, నువ్వులు, పండ్లు కూరగాయలు మటన్ లివర్ తీసుకుంటే ఆరోగ్యవంతంగా ఉంటారని తెలిపారు.

ప్రపంచ నాయీ బ్రాహ్మణ దినోత్సవం


టేకులపల్లి: సంఘం జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య


జూలూరుపాడులో జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

టేకులపల్లి: ప్రపంచ నాయీ బ్రాహ్మణుల దినోత్సవ వేడుకలు సోమవారం మండలంలో ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని రామాలయం ఏరియాలో సంఘం అధ్యక్షుడు మావూనూరి రమేష్, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సంఘం జెండాను ఎగురవేశారు. అనంతరం ఎమ్మెల్యేను శాలువాతో సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. కోరం సురేందర్, ఇస్లావత్ రెడ్యా నాయక్, బోడ మంగీలాల్ నాయక్, గుడిపూడి కృష్ణార్జున్‌రావు, వెంకన్న, వీరు నాయక్, ఉమేష్, రాజా, దామోదర్, రామ్మోహన్ పాల్గొన్నారు.

జూలూరుపాడు: ప్రపంచ క్షౌరవృత్తిదారుల దినోత్సవాన్ని సోమవారం జూలూరుపాడులో నాయిబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు కడియాల సత్యనారాయణ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కుదురుపాక నిర్మల, మాడుగుల నాగరాజు, కడియాల ఉమ, కడియాల మణి, కడియాల శ్రీను, నాగేశ్వరరావు, నాగరాజు, నరేష్, హరీష్, దుర్గారావు, మాడుగుల నరేష్ పాల్గొన్నారు.

నూతన మండల కమిటీ ఎన్నిక..

నాయి బ్రాహ్మణ సేవా సంఘం నూతన మండల కమిటీ ఎన్నిక సోమవారం జూలూరుపాడు ఏవీఆర్ ఫంక్షన్ హాల్ జరిగింది. జిల్లా అధ్యక్షుడు కడియాల సత్యనారాయణ, మహిళా జిల్లా ప్రధాన కార్యదర్శి కుదురుపాక నిర్మల ఆధ్వర్యంలో మండల కమిటీ ఎన్నిక నిర్వహించారు. మండల అధ్యక్షుడిగా కడియాల శ్రీను, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మాడుగుల నరేష్, ఉపాధ్యక్షుడిగా మార్కాపురి రాంబాబు, కార్యదర్శిగా పెద్దవరపు కృష్ణార్జున్‌రావు, సహాయ కార్యదర్శిగా కడియాల వెంకన్న, జాయింట్ సెక్రటరీగా కడియాల హరీష్‌లు ఎన్నికయ్యారు.

మిలాద్ ఉన్ నబీ వేడుకలు

పాల్వంచ: మహ్మద్ ప్రవక్త జన్మదినం పురస్కరించుకుని మిలాద్ ఉన్ నబీ వేడుకలను ముస్లిం మైనార్టీ యువత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం స్థానిక ప్రభుత్వాస్పత్రిలో పాలు, పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. మాజీద్ ఖురేషి మాట్లాడుతూ.. మహమ్మద్ ప్రవక్త చూపిన బాటలో ముస్లిం సమాజం నడుచుకోవాలన్నారు. కార్యక్రమంలో కలీమ్, గౌస్ పాషా, మజహార్, అఫ్జల్, బాబా తదితరులు పాల్గొన్నారు.

టేకులపల్లి: ఇస్లాం సంప్రదాయం ప్రకారం మహ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా సోమవారం ముస్లింలు భక్తిశ్రద్ధలతో టేకులపల్లి మండలంలో మిలాద్ ఉన్ నబీ వేడుకలు జరుపుకున్నారు. టేకులపల్లిలోని బైతుల్లా, బేతంపూడిలోని దర్గాల మసీదులో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మత పెద్దలు సందేశాలు ఇచ్చారు. పరమత సహనం, శాంతి పాటించాలని, తోటి వారికి సాయం చేయాలని, ఉన్నంతలో నిరు పేదలకు అండగా ఉండాలని, మహ్మద్ ప్రవక్త చూపిన బాల అనుసరణీయమని బోధించారు. మహ్మద్ ప్రవక్త జననం, అల్లాహ్ ఆరాధనలో గడిపిన తీరు, ఆధ్యాత్మిక వ్యాప్తికి పరితపించిన వైనం, పడిన కష్టాలు, మక్కా, మదీనల విశిష్టతలను భక్తులకు తెలియజేశారు.


పాల్వంచ: పండ్లు, పాలు పంపిణీ చేస్తున్న మైనార్టీ నాయకులు

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నెంబర్లకు ఉదయం 7-00 గం॥ల నుండి రాత్రి 8-00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే చర్యలు తీసుకోబడును.

కె. ప్రదీప్ కుమార్, ACM - 70132 21824 | లక్ష్మయ్య, ACO - 8074270476
కొత్తగూడెం యాకూబ్ పాషా - 80083 21148 | భద్రాచలం కె. హరేంద్ర - 99632 02011
పినపాక ఎన్. లక్ష్మయ్య - 80742 70476 | ఇల్లందు బి. కిషన్ - 63052 41411
అశ్వారావుపేట ఎస్ దుర్గాంప్రసాద్ -9000327175 | టోల్‌ఫ్రీ నెం.: 1800 270 1083

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
Land Line : 08742-282823 / 24

మీరు సాక్షిలో వివాహ, జన్మదిన, పదవీ విరమణ, విదేశీ పర్యటన, స్వదేశాగమనం, అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు, మీ ఆత్మీయులకు శ్రద్ధాంజలి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు, అతి తక్కువ ఖర్చుతో కొండత స్పందన లభించే క్లాసిఫైడ్ యాడ్స్ ఇవ్వదలచినచో మీరు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : ఎస్. నాగశేషు, యాడ్స్ మేనేజర్- 99122 20600

టి. రాజేష్ - 90102 23783
ఎ. నాగేశ్వరరావు - 97054 44183
ఎస్. శేషయ్య - 99121 99148